RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక The Voice of Telangana

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నల్గొండ, సూర్యపేట, కరీంనగర్ తేదీ : సోమవారం , 23 , జూన్ , 2025

## డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు



**దేవీపట్నం జూన్ 22 (తెలంగాణ వాణి)**

మండలంలో ఇందుకూరుపేట సచివాలయం కెళ్ళే రహదారిలో డ్రైనేజీ లేక మురుగు నీరు నిల్వ ఉండిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే సమస్య కొనసాగుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని వచ్చేది వర్షాకాలం మురుగు నీరు నిలవ ఉండిపోతే దోమలు బెడద పెరిగి అనారోగ్యానికి గురవడం జరుగుతుందని కావున ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సంబంధించిన శాఖ అధికారులు స్పందించి పల్లపు వీధిలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల కోరుతున్నారు..

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు

### అనుమానంతో భార్యను చంపుకున్నాడు

### కులం పేరుతో హింసించి, భార్యను ఆత్మహత్య చేసుకునే విధంగా చేసిన భర్తపై కేసు నమోదు

**జూలూరుపాడు, జూన్ 22 (తెలంగాణ వాణి)**



ఇద్దరి కులాలు వేరు, మతాలు వేరు తనని నమ్మి వచ్చిన అమ్మాయిని అపురూపంగా చూసుకోవాల్సిన భర్త ఆమె పాలిట కాల యముడయ్యాడు. ప్రేమించి పెళ్లాడిన భార్యను అనుమానంతో మానసికంగా హింసిస్తు నీకు బతికే హక్కు లేదు చచ్చిపో అంటూ పురుగు మందు డబ్బా తెచ్చిచ్చి మరీ ఆమె మరణ శాసనం రాశాడు. భద్రాద్రి జిల్లా మండల పరిధిలోని భోజ్యా తండా పంచాయతీ వెనుక తండా గ్రామానికి చెందిన కళావతి 13 సంవత్సరాల క్రితం, జూలూరుపాడు గ్రామానికి చెందిన షేక్ అన్వర్ ను ప్రేమ వివాహం చేసుకుంది. కొంతకాలం అన్యోన్యంగా ఉన్నప్పటికి పిల్లలు పుట్టిన తర్వాత అన్వర్ ప్రవర్తనతో మార్పు వచ్చింది. కులం పేరుతో దూషిస్తు హింసించడంతో పాటుగా అనుమానంతో చిత్రహింసలు పెడుతున్న పిల్లల భవిష్యత్తు కోసం అన్ని భరిస్తూ వచ్చింది కళావతి. అయితే అన్వర్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోగా ఈ నెల 19 తన భార్యను అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో గొడవపడి పురుగులమందు తాగి చచ్చిపో అంటూ పురుగులమందు డబ్బా ఇచ్చి ఇంటి తలుపుకు గడియ వేసి బయటికి వెళ్ళాడు. కొంతసేపటి తర్వాత అన్వర్ తల్లి తలుపులు తీసి చూడగా కళావతి అపస్మారక స్థితిలో పడి ఉందని గమనించి, చుట్టుపక్కల వాళ్ల సహాయంతో చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడి నుండి ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకెళ్ళుతుండగా మార్గమధ్యలో తల్లాడ వద్ద ఆదివారం సాయంత్రం 3 గంటల సమయంలో మరణించింది. మృతురాలు కళావతి తండ్రి ఫిర్యాదు మేరకు జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## స్ఫూర్తినిచ్చిన"సండే బ్రిక్స్ ఛాలెంజ్"





### ఐక్యతతో విజయవంతం

**భద్రాద్రి బ్యూరో (తెలంగాణ వాణి)**

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్ "విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువత ఉత్సాహన్ని గమనించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అందరిని ఛాంపియన్స్ గా గుర్తించారు. ఈ సెషన్ ప్రారంభానికి ముందే ం పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనే వారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి. 6గురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక డీపీఎం/ ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ"ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో" సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సీఎస్ఈబీ నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ టీ షర్టు మరియు క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు 2వ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు. వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్‌గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్.డిఏ, మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు మరియు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.

## పేకాట శిబిరం పైన దాడి

### 11 మంది అరెస్ట్

**రంపచోడవరం జూన్ 22 (తెలంగాణ వాణి)**

గోపవరం పరిసరాల ప్రాంతంలో పేకాట ఆడుతున్న వచ్చిన సమాచారం మేరకు దేవీపట్నం మండల ఎస్ ఐ షరీఫ్ సిబ్బందితో కలిసి దాడి చేయగా 11 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి 11 మోటార్ సైకిల్ 48,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరుస్తామని తెలియజేశారు.



తెలంగాణ వాణి
సోమవారం , 23 , జూన్ , 2025

# లక్ష్మి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు




## సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

**ములుగు ప్రతినిధి, జూన్ 22 (తెలంగాణ వాణి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ తల్లి లక్ష్మి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం గొంది లక్ష్మి సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన గోవిందరావుపేట మండల పరిధిలోగల పస్రా గ్రామంలో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి సాంబశివలు హాజరై మాట్లాడుతూ సమాజ మార్పు కోసం రాజేష్ లాంటి ఒక యువకిశోరాన్ని కమ్యూనిస్టు పార్టీకి అందించిన గొప్ప మాతృమూర్తి గొంది లక్ష్మి అని అన్నారు. ఆమె మరణం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రాజేష్ చిన్న వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగాడని అన్నారు. ఎలాంటి దురలవాట్లు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉక్కు క్రమశిక్షణ నీతి నిజాయితీ చిన్నతనం నుండి అలవర్చుకున్నారని తెలిపారు. సమాజంలో ఎంతో మంది యువ కులు ఉంటారని కానీ ఇలాంటి యువకిశోరాన్ని అందించిన తల్లి లక్ష్మి మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో యువత రాజేష్ అడుగుజాడల్లో కొనసాగాలని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి



మడి సాయిబాబా, మాజీ సర్పంచ్ లు పాయం నారాయణ, జిమ్మ వరలక్ష్మి, సిపి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, మండల కమిటీ నాయ కులు అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సప్పిడి ఆదిరెడ్డి శాఖ కార్యదర్శి జిట్ట బోయిన రమేష్, రాజేశ్వరి, సువర్ణ, సులోచన, పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మచారి, చిన్నపల్లి అశోక్, పాయం శారద, యానాల ధర్మారెడ్డి, పురుషోత్తం రెడ్డి మచ్చ సువర్ణ, గరుగు అయిలయ్య, కోమ్ము రాజు ఎండి సిరాజ్, ఇలియాస్, అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ బలరాం కృషితో మహిళా డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులు

## ఈ ఏడాది బిఎస్సిలో కొత్త కోర్సు ప్రారంభం

## సింగరేణియుల కుమార్తెలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి


**కొత్తగూడెం సింగరేణి, జూన్ 22 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ దార్శనిక విధానం, ప్రయత్నాల ప్రకారం ఈ విద్యా సంవత్సరంలో బీఎస్సీ తో పాటు మరి కొన్ని కోర్సులను నూతనంగా ప్రవేశపెట్టడం జరుగుతుంది. సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది బీఎస్సీ డేటా సైన్స్, బిఎస్సి ఏఐ, ఎంల్, బీఏ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులు ప్రారంభం కానున్నాయి. సింగరేణి ఉద్యోగుల కుమార్తెలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిఎండి సూచించారు. మహిళా కళాశాలలో చాలా మంచి హాస్టల్ ఉందని, పూర్తిగా సురక్షితం. కళాశాలలో అద్భుతమైన బోధనా సిబ్బంది కూడా ఉన్నారని పేర్కొన్నారు. డేటా సైన్స్ ముఖ్యంగా నేటి డేటా ఆధారిత ప్రపంచంలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సమస్య–పరిష్కార సామర్థ్యాలు, కెరీర్ అవకాశాలను మెరుగు పరచడం ద్వారా డిగ్రీ విద్యార్థులకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. ఇది డేటాను అర్థం చేసుకోవడానికి, పని చేయడానికి అవసరమైన గణితం, గణాంకాలు కంప్యూటర్ సైన్స్‌లను కలుపుతూ ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌ను అందిస్తుందని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంల్) డిగ్రీ విద్యార్థులకు వివిధ మార్గాల్లో చాలా సహాయకారిగా ఉంటాయి, వీటిలో అభ్యాసాన్ని మెరుగుపరచడం, వ్యక్తిగతీకరించిన మద్దతు అందించడం ఉత్తేజకరమైన కెరీర్ అవకాశాలకు తలుపులు తెరవడం



వంటివి ఉంటాయని తెలిపారు. ఏఐ టాస్కలను ఆటోమేట్ చేయగలదని, యాక్సెసిబిలిటీని మెరుగుపరుస్తుందని, ఆకర్షణీయంగా, సమర్థవంతమైన అభ్యాస అనుభవాలను అందిస్తుందని వివరించారు . సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ విద్యాను మెరుగుపరిచేందుకు సింగరేణి ప్రాంతాల్లో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్న నూతన కోర్సుల వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. మెరుగైన విశ్లేషణాత్మక, సమస్య–పరిష్కార నైపుణ్యాలు ఉంటాయన్నారు. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్, వాస్తవ ప్రపంచ సమస్య పరిష్కారం, నిరంతర అభ్యాసం ఆవిష్కరణ జరుగుతాయని పేర్కొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వనమా



**కొత్తగూడెం రూరల్, జూన్ 22 (తెలంగాణ వాణి)**

మాజీ మంత్రి వనమా లక్ష్మీదేవిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడి పంచకట్టు, మనమరాలు ఓణీల ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన సుఖశాంతులతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆశీర్వదించి చిన్నారుల తల్లిదండ్రులను కూడా దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ ఎంపీపీలు భూక్య సోనా, బాదావత్ శాంతి, ఎస్కే అన్వర్ పాషా, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ వినోద్, పాల్వంచ మండల బిఆర్ఏఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, సుజాతనగర్ మండల బిఆర్ఎస్ సయ్యద్ అహ్మద్, పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, అంబుల వేణు, మేకల నాగబాబు, తుంపూరి ప్రసాద్, నక్క మధు, పూర్ణ, బొందుగుల శ్రీధర్, కన్ని, బాచి, శివ, అశోక్, రమాకాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కొత్తగూడెం మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి




**కొత్తగూడెం రూరల్, జూన్ 22 (తెలంగాణ వాణి)**

లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుక, మనవరాలి వస్త్రాలంకరణ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ రుక్మంగాధర్ బండారి, అంబుల వేణుగోపాల్, రావి రాంబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖులు

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, బిజెపి నేత రంగా కిరణ్

**పాల్వంచ జూన్ 22 (తెలంగాణ వాణి)**



బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు కుమారుడు కొట్టి నవీన్, దేవీ దంపతుల కుమా రుడు కొట్టి ప్రద్యున్, కుమార్తె కొట్టి ప్రజెక్తల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్ లు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాలోత్ కోటి నాయక్, ప్రసన్న సత్యనారాయణ, మాలోత్ జగన్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం 2009ను అమలు చేయాలి

## జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం అర్బన్, (తెలంగాణ వాణి)**

విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జిబిపి) పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25% రిజర్వేషన్ కల్పించాలని, 2009లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు



కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, వంగా రవి శంకర్, పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి "అడ్లూరి"ని సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## సతీష్ మాదిగ ఆధ్వర్యంలో కూసపాటి మాదిగ సన్మానం





**కొత్తగూడెం జూన్ 22 (తెలంగాణ వాణి)**

రాష్ట్ర మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా సత్కరించారు. మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్ కుమార్ ను తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో తలపాగా ఏర్పాటు చేసి గజమాల వేసి శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ లోని బిఆర్ భవన్ ఎదుట న్యూ ఎమ్మెల్యే కోటర్స్ ప్రాంగణంలో నూతనంగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ, వికలాంగుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సత్కరించిన అనంతరం దేవని సతీష్ మాదిగ, కూసపాటి శ్రీనివాస్, దండు సురేందర్ మాదిగ, మాట్లాడుతూ అణగారిన వర్గాల అంటరాని కులాల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, మూతబడ్డ లేదర్ పరిశ్రమ లిటీక్యాప్ సంస్థకి నిధులు కేటాయించి పాలక మండలి, ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీంతో స్పందించి మంత్రి మాట్లాడుతూ తాను మాదిగ జాతిలో పుట్టడమే తన అదృష్టమని తనకు ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ నాజాతి ప్రజలను రుణపడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవని సతీష్ మాదిగ, కూసపాటి శ్రీనివాస్, శ్యాంసుందర్, మోజేష్, చర్మకారుల సంఘం అక్క నాయకురాలు ఇటికల లత, కుక్కల వెంకటలక్ష్మి, మేరేపి రమ, ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# యువతలో స్వయం ఉపాధిని పెంచాలి



## డిఎస్పి అబ్దుల్ రెహమాన్, ఐజేయూ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్

**కొత్తగూడెం రూరల్, జూన్ 22 (తెలంగాణ వాణి)**

యువతలో స్వయం ఉపాధిని పెంచే దిశగా నిరంతరం ప్రోత్సహించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రిన్ బోటిక్ మగ్గం వర్క్స్ ను డిఎస్పి అబ్దుల్ రెహమాన్, జర్నలిస్టు సంఘ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ మగ్గం వర్క్స్ ను ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం యువతలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. వ్యాపారం దినదిన ప్రవర్ధమానమై నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షిస్తు నిర్వాహకులు ఆసియా, శ్రీహరి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని లెనినా, జర్నలిస్టు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్ మాజీ ఎంపీటీసీ పూణెం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు మా సీతారాముడు


## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన తుంగారం పంచాయతీ సీనియర్ కాంగ్రెస్ పెద్దలు



**కొత్తగూడెం జూన్ 22 (తెలంగాణ వాణి)**

టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నాగా సీతారాములు నియామకంతో ఈ ప్రాంతంలో పార్టీ మరింత బలపడుతుందని తుంగారం పంచాయతీ సీనియర్ కాంగ్రెస్ పెద్దలు అన్నారు. భద్రాద్రి జిల్లా, చంద్రుగొండ మండలం, రేపల్లెవాడ లోని నాగా సీతారాములు స్వగృహంలో ఆదివారం ఆయన్ని కలిసిన నాయకులు ముందుగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సత్కరించారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం హర్షించతగ్గ విషయమని, 30 సంవత్సరాలనుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న నాగా సీతారాములుకు పదవీ రావడం ఆనందంగా ఉందని తెలిపారు. కష్టపడే వారికి పదవులు రావడం ఎంతో సంతోషకరమని, అన్ని విషయాల పట్ల అవగాహన ఉండడంతో పాటు కార్యకర్తల కోసం ఎల్లపుడు అందుబాటులో ఉండే గొప్ప నాయకుడు నాగా సీతారాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమములో భుక్యా బిచ్చా నాయక్, గుగులోత్ ఈర్యానాయక్, బానోత్ సక్రాం నాయక్, నలగోపు రామారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఆళ్ళ శ్రీను,బర్మావత్. సక్రాంనాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలి



**కోటగిరి జూన్ 22 (తెలంగాణ వాణి)**

హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారములు, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ మాల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. దీనికి మంత్రి స్పందిస్తూ మాల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియచేసారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్, బాన్స్వాడ డివిజన్ అధ్యక్షులు మీర్జాపురం సాయన్న, బోగాడమిది సాయిలు, సురేష్, పాండు, గంగాధర్, కోటగిరి మండల మాల సంఘం అధ్యక్షులు భూమేష్, మాల సంఘం సీనియర్ నాయకులు బి. రాములు, మాల సంఘం ప్రధాన కార్యదర్శి పూప్పల సైదయ్య, పొత%శీ%గల్ మండల్ అధ్యక్షులు జ్యోతిపాల్, మాల సంఘం యువజన అధ్యక్షులు బేగారి గంగాధర్, సభ్యులు లాలు తదితరులు పాల్గొన్నారు.